# స్పేస్ జంక్‌కు ప్రత్యామ్నాయం.. లిగ్నోశాట్

### భారత్-వియత్నాం విన్యాసాలు - 'విన్‌బాక్స్ 2024'




- భారత్-వియత్నాం సంయుక్త సైనిక విన్యాసాలు 'విన్బాక్స్ 2024', ఐదో ఎడిషన్ హర్యానాలోని అంబాలాలో ప్రారంభమయ్యాయి.
- 2023లో వియత్నాంలో జరిగిన విన్యాసాలకు కొనసాగింపుగా 'విన్బాక్స్ 2024' విన్యాసాలు అంబాలా, చండీమందిర్ రెండు ప్రాంతాల్లో నవంబర్ 4 నుంచి 23 వరకు జరగనున్నాయి.
- భారత్-వియత్నాంల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంలో భాగంగా ఈ విన్యాసాలు చాలా కీలకం.
- ఈ 2024 విన్యాసాల్లో ఇరుదేశాల ఆర్మీతోపాటు వాయుసేన కూడా పాల్గొన్నది.
- భారత సైన్యం తరపున 'రెజిమెంట్ కోర్ ఇంజినీర్లు' 47 మంది సహా ఇతర విభాగాల సిబ్బంది కూడా పాల్గొంటున్నారు. వియత్నాం పీపుల్స్ ఆర్మీ బలగాలు సమాన సంఖ్యలో పాల్గొంటున్నాయి.
- విన్బాక్స్-24 సహకార సైనిక పటిమను పటిష్ఠపరిచేందుకు ఉద్దేశించబడింది.
- ఐక్యరాజ్య సమితి ప్రణాళికా పత్రం ఏడో అధ్యాయంలో భాగమైన 'ఐరాస శాంతి సంరక్షణ' కార్యకలాపాల్లో ఇంజినీరింగ్ సేవలందించేందుకు, ఇరుదేశాల ఇంజినీర్ల, వైద్య సేవల బృందాలను ఈ విన్యాసాలు సిద్ధం చేస్తాయి.
- గతంలో జరిగిన విన్యాసాల పరిధిని విస్తృతపరుస్తూ, క్షేత్ర స్థాయిలో శిక్షణను అందించే విన్బాక్స్-2024, ఇరుదేశాల దళాలను మరింత పటిష్ఠ పరుస్తుంది. తద్వారా, పరస్పర విశ్వాసం పెంపు, సహ నిర్వహణ, ఉత్తమ పద్ధతుల వినిమయం సాధ్యమవుతుంది.
- మానవతా సహాయం, విపత్తు నిర్వహణ అంశాల్లో దళాల సంసిద్ధతను 48 గంటల పాటు నిర్వహించే పరీక్ష ఆధారంగా తెలుసుకొంటారు.
- గతంలో సాంకేతికపరమైన సైనిక చర్యల్లో ఐరాస దళాలు చూపిన పాటవం నేపథ్యంలో ఇరుదేశ దళాల ప్రస్తుత స్థాయిని అంచనా వేస్తారు.
- ఈ సంయుక్త విన్యాసాల ద్వారా ఇరుదేశాల సాంఘిక, సాంస్కృతిక వారసత్వాన్ని అవగాహన చేసుకునే ఇరుదళాలకు అవకాశం కలుగుతుంది.

### జల్ ఉత్సవ్ కార్యక్రమం

- దేశవ్యాప్తంగా జల వనరులను పరిరక్షించేందుకు అవగాహన కల్పించే కార్యక్రమం.
- నవంబర్ 6 నుంచి 20 వరకు జల్ ఉత్సవ్ కార్యక్రమాన్ని జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జాతీయ జల్ జీవన్ మిషన్, డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ డిపార్ట్‌మెంట్ భాగస్వామ్యంతో మొత్తం 20 రాష్ట్రాల్లోని 20 ఆకాంక్షాత్మక జిల్లాలు/బ్లాకుల్లో నీతి ఆయోగ్ నిర్వహిస్తుంది.

**కార్యక్రమంలో ఏం చేస్తారు**

- దేశంలోని నీటి వినియోగం, జల వనరులను పరిరక్షించడంతో పాటు వారిని భాగస్వాములుగా చేయడం.
- భూగర్భ జలాలను పరిరక్షించి సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం.

### కలప ఉపగ్రహం ప్రయోగించిన జపాన్

- ప్రపంచంలో తొలిసారి కలపతో తయారు చేసిన 'లిగ్నోశాట్' ఉపగ్రహాన్ని అమెరికాలోని నాసా వారి కెన్నడీ అంతరిక్షప్రయోగ కేంద్రం నుంచి స్పేస్ఎక్స్ రాకెట్ ద్వారా విజయవంతంగా జర్మనీ ప్రయోగించింది.
- దీని వెడల్పు 10 సెంటీమీటర్లు. కిలో బరువు ఉంటుంది. 4 నుంచి 5.5 మిల్లీమీటర్ల మందం కలిగిన మంగోలియా చెక్కతో తయారైన ఈ ఉపగ్రహానికి అల్యూమినియం ఫ్రేమ్‌ను అమర్చారు.
- ఇరువైపులా సౌరఫలకాలను ఏర్పాటు చేశారు.
- ఖడ్గం పిడి, ఒరగా వాడే మంగోలియా జాతి హానోకీ చెట్టు కలపను వాడి జపాన్ సంప్రదాయక కళతో ఎలాంటి నట్లు, బోల్టు, జిగురు వాడకుండానే ఈ ఉపగ్రహాన్ని సుమిటోమో ఫారెస్ట్రీ అనే కలప కంపెనీ భాగస్వామ్యంతో క్యోటో విశ్వవిద్యాలయం రూపొందించింది.
- కలపను దహించే ఆక్సిజన్ వంటి వాయువులు శూన్యంలో ఉండవు. కాబట్టి అక్కడ కలప దృఢంగా ఉండగలదని జపాన్‌లోని క్యోటో విశ్వవిద్యాలయ అటవీశాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**ప్రయోజనాలు**

- కాలం చెల్లిన శాటిలైట్ తిరిగి భూవాతావరణంలోకి వచ్చేటపుడు ప్రమాదకర అల్యూమినియం ఆక్సైడ్ అణువులను వెలువరుస్తుంది.
- అదే కలప శాటిలైట్‌తో పర్యావరణానికి, కమ్యూనికేషన్ కక్ష్యలకు ఎలాంటి సమస్యలు ఉండవు.
- కలపతో తయారైన ఉపగ్రహాలకు ఈ ఇబ్బంది ఉండదు.
- ఇవి మండటం వల్ల నీటి ఆవిరి, కార్బన్ డై ఆక్సైడ్ మాత్రమే వెలువడతాయి.
- అంతరిక్ష వ్యర్థాల సమస్యకు ఇది పరిష్కారమవుతుంది.
- లోహాలతో పోలిస్తే కలపతో చేసిన ఉపగ్రహాలు చాలా చౌక.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం బయట కలపశాటిలైట్ మన్నిక బాగుందని తేలితే భవిష్యత్తులో చంద్రుడు, మార్స్ పై వ్యోమగాముల ఆవాసాలకు కలపను విరివిగా వాడే అవకాశముంది.
- ఐఎస్ఎస్ నుంచి సరకుల రాకపోకల్లో కంటైనర్లకు కలపను వాడే వీలుంది.




**ఎందుకు?**

- అత్యంత కఠినమైన లోహాలతో రూపొందిన కృత్రిమ ఉపగ్రహాలు కాలం చెల్లాక కక్ష్యల్లో స్పేస్ జంక్‌గా పోగుబడుతున్న నేపథ్యంలో వాటికి ప్రత్యామ్నాయంగా కలపను భవిష్యత్తులో వాడే ఉద్దేశంతో జపాన్ శాస్త్రవేత్తలు కలపతో ఈ ఉపగ్రహాన్ని తయారు చేశారు.
- శూన్యంలో రోదసీ వాతావరణంలో కలప ఏ మేరకు మన్నికగా ఉంటుందనే విషయాలపై అధ్యయనం చేస్తుంది.
- ప్రతి 45 నిమిషాలకు ఇది రోదసీలో చీకటి మొదలు తీక్షణమైన సూర్యరశ్మి దాకా అంటే మైనస్ 100 డిగ్రీ సెల్సియస్ నుంచి 100 డిగ్రీ సెల్సియస్ వరకు భిన్న ఉష్ణోగ్రతలను తట్టుకోవాల్సి ఉంటుంది.
- 2022లో అక్కడికి మూడు రకాల కలప నమూనాలను పంపి 10 నెలల పాటు పరీక్షించారు. ఆ సందర్భంగా వాటిని అసాధారణ ఉష్ణోగ్రతలు, తీవ్ర కాస్మిక్ రేడియోధార్మికతకు గురి చేశారు.
- నమూనాల్లో పగుళ్లు, ఆకృతిలో మార్పులు, పెళుసుబారడం వంటివేమీ తలెత్తలేదని గుర్తించారు.
- ఈ మూడు నమూనాల్లో బరువు తక్కువగా ఉన్న మంగోలియాను శాస్త్రవేత్తలు ఎంచుకున్నారు.

### తొలి ఆసియా బౌద్ధ శిఖరాగ్ర సదస్సు

- దేశ రాజధాని ఢిల్లీలో తొలి ఆసియా బౌద్ధ శిఖరాగ్ర సదస్సు (ABS)ను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సహకారంతో నవంబర్ 5 నుంచి 6 వరకు రెండు రోజుల పాటు నిర్వహించింది.

**థీమ్** : ఆసియాను బలోపేతం చేయడంలో బౌద్ధ ధర్మం పాత్ర

**లక్ష్యం:** ఆసియాలోని బౌద్ధమతానికి చెందిన నాయకులు, పండితులు ఈ సదస్సులో పాల్గొని బౌద్ధ సమాజంలోని ఆధునిక సమస్యలను, సవాళ్లను పరిష్కరించడం.

**ముఖ్యాంశాలు :**

- భారతదేశం, ఆసియా ఖండంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక చరిత్రలో బౌద్ధమతం ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. బుద్ధుడు, అతని శిష్యులు, బోధనలు, దైవత్వం, సామాజిక విలువలతో ఆసియా ఖండాన్ని ఐక్యంగా ఉంచాయి.
- భారతదేశ సంస్కృతిలో అంతర్భాగమైన బౌద్ధమతం స్థిరమైన విదేశాంగ విధానాన్ని, సమర్థవంతమైన దౌత్య సంబంధాలను బలోపేతం చేయగలుగుతుంది.
- స్వతంత్ర భారతదేశం జాతీయ గుర్తింపులో భాగంగా బౌద్ధ చిహ్నాలను చేర్చడం నుంచి భారత విదేశాంగ విధానంలో బౌద్ధ విలువలను స్వీకరించడం వరకు బౌద్ధ ధమ్మ కీలక పాత్రను పోషించింది.
- ఈ సదస్సు భారతదేశ యాక్ట్ ఈస్ట్ విధానాన్ని ప్రతిబింబిస్తుంది. భాగస్వామ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువల ద్వారా ఆసియా దేశాలతో సంబంధాలను బలోపేతం చేయడమే ఈ విధానం లక్ష్యం.
- ఆసియా ఖండం అంతటా, ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తూ బౌద్ధమతం ప్రస్తుత సవాళ్లను ఎలా పరిష్కరించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

**ఈ సదస్సులో దృష్టి సారించిన అంశాలు**

1. బౌద్ధ కళ, వాస్తుశిల్పం, వారసత్వం
2. బౌద్ధకారక, బౌద్ధ ధర్మ వ్యాప్తి
3. పవిత్ర బౌద్ధ అవశేషాల పాత్ర , సమాజంలో దాని ఔచిత్యం
4. శాస్త్రీయ పరిశోధన, శ్రేయస్సులో బుద్ధ ధర్మం ప్రాముఖ్యత
5. 21వ శతాబ్దంలో బౌద్ధ సాహిత్యం, తత్వశాస్త్రం పాత్ర వంటి అంశాలపై సదస్సులో చర్చించారు.

### పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం

- ఉన్నత విద్యను అభ్యసించాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకి దూరమవుతున్న ప్రతిభావంతులైన మధ్య తరగతి విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

**ముఖ్యాంశాలు**

- ఈ పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు రుణాలు పొందవచ్చు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదు.
- దేశవ్యాప్తంగా నాణ్యత కలిగిన 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం పొందవచ్చు. రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుంది.
- ఈ పథకం కింద ఏటా గరిష్ఠంగా 22 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది.
- వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకు ఉన్న వారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10 లక్షల వరకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నారు.
- పీఎం విద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

### జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం




- 2014లో అప్పటి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ నవంబర్ 7ను జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంగా ప్రకటించారు. అప్పటి నుంచి ఏటా కార్యక్రమాలు చేపడుతున్నారు.
- నోబెల్ బహుమతి గ్రహీత మేడమ్ క్యూరీ రేడియం, పొలోనియంలను కనుగొనడంతో క్యాన్సర్ పోరాటంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. అందుకే మేడమ్ క్యూరీ జన్మదినమైన నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంగా కేంద్రం ప్రకటించింది.
- గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ సంస్థ గణాంకాల ప్రకారం 2020లో దేశంలో 19.3 మిలియన్ క్యాన్సర్ కేసుల నమోదుతో భారతదేశం ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచింది.
- 2040 నాటికి 57.5 శాతం కేసులు పెరిగే అవకాశముందని సూచించింది.

**క్యాన్సర్ సోకడానికి ప్రధాన కారణాలు**

- శరీరంలోని కణాలు అదుపు లేకుండా పెరిగి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించడంతో క్యాన్సర్ సోకుతుంది.
- అతినీలలోహిత కిరణాలు, పొగాకు ఉత్పత్తులను తినడం, అతిగా మద్యం తాగడం, ఆహార, నీటి కాలుష్యం, బ్యాక్టీరియా, ఫంగస్ తదితర క్రిముల వల్ల క్యాన్సర్ వ్యాపిస్తుంది.

**రక్త క్యాన్సర్లు మూడు రకాలు**

1. లుకేమియా (తెల్ల రక్త కణాలు) 2. లింఫోమా (లింఫ్ నోడ్లు)
3. మల్టిపుల్ మైలోమా (ప్లాస్మా కణాలు)

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

#### ఐసీఏఆర్‌లో...

హైదరాబాద్ చెంగిచర్లలోని ఐసీఏఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసిస్టెంట్, యంగ్ ప్రొఫెషనల్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: నవంబర్ 29
- వెబ్‌సైట్: https://nrcmeat.icar.gov.in

#### ఐబీపీఎస్‌లో...

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: ప్రొఫెసర్, బ్యాంకర్ ఫ్యాకల్టీ, సర్వర్ అడ్మినిస్ట్రేటర్, డ్రైవర్ కమ్ అటెండెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 25
- వెబ్‌సైట్: www.ibps.in

#### రైట్స్ లిమిటెడ్‌లో...

రైట్స్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 29
- పోస్టులు: ఇండివిడ్యువల్ కన్సల్టెంట్
- విభాగాలు: కాంట్రాక్ట్ ఎక్స్‌పర్ట్ అండ్ లీడ్ డిజైనర్, సివిల్, ఎలక్ట్రికల్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 21, 22, 25- 29 మధ్య నిర్వహిస్తారు
- వెబ్‌సైట్: www.rites.com

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : బయాలజీ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మౌంట్ ఎరిబస్ ఏ ఖండంలో ఉంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్



1. దేశ అత్యున్నత చలనచిత్ర పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎవరిని వరించింది?
1) మిథున్ చక్రవర్తి 2) అనుపమ్ కెర్
3) శ్రీదేవి 4) కిశోర్ కుమార్
2. ఆరో రాష్ట్ర ఆహార భద్రత సూచిక 2024లో రెండోసారి అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం, FY 24లో 100 శాతం కంటే ఎక్కువ తనిఖీల లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రం ఏది?
1) తెలంగాణ 2) మహారాష్ట్ర
3) కేరళ 4) తమిళనాడు
3. అంతర్జాతీయ కాఫీ దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?
1) అక్టోబర్ 1 2) అక్టోబర్ 2
3) అక్టోబర్ 5 4) అక్టోబర్ 6
4. ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్‌లో బంగారు పతకం సాధించిన భారతీయుడు?
1) గుల్వీర్ సింగ్ 2) రాఘవేంద్ర
3) నీరజ్ చోప్రా 4) శరత్ కమల్
5. టెస్ట్ క్రికెట్‌లో 300 టెస్ట్ వికెట్లు తీసిన తొలి భారత లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఎవరు?
1) కుల్‌దీప్ యాదవ్
2) రవీంద్ర జడేజా
3) అక్షర్ పటేల్
4) వాషింగ్టన్ సుందర్
6. దేశవాలి ఆవుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం 'రాజ్యమాత' బిరుదునిచ్చింది?
1) తెలంగాణ 2) మహారాష్ట్ర
3) తమిళనాడు 4) మధ్యప్రదేశ్
7. క్రిష్ హెయిర్ ఎస్బీఐ కార్డ్ అనే కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఏ ఎయిర్‌లైన్‌తో ప్రారంభించింది?
1) సింగపూర్ ఎయిర్‌లైన్స్
2) ఎమిరేట్స్
3) ఖతార్ ఎయిర్‌వేస్
4) బ్రిటిష్ ఎయిర్‌వేస్
8. 2024, అక్టోబర్ 2న జరిగిన వార్షిక సూర్యగ్రహణం సమయంలో 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రభావాన్ని సృష్టించడానికి చంద్రుడు ఏమి చేస్తాడు?
1) Pass behind the sun
2) Pass in front of the sun
3) Pass beside the sun
4) Pass over the earth's shadow
9. 1:1 జీడబ్ల్యూ కంటే ఎక్కువ పునరుత్పాదక శక్తి కోసం బిడ్స్‌ను ఆహ్వానిస్తూ హైజెన్ కో గ్రీన్ ఎనర్జీస్ దేశంలోనే అతిపెద్ద పునరుత్పాద ఇంధన సేకరణ టెండర్‌ను ఏ ప్రాజెక్ట్ కోసం విడుదల చేసింది?
1) గ్రీన్ హైడ్రోజన్ 2) హైడ్రోజన్
3) సోలార్ పవర్ 4) విండ్ ఎనర్జీ
10. 2024, సెప్టెంబర్ 30న స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఉత్పాదక ఎ1 మోడల్ పేరేంటి?
1) భారత్ Ai 2) భారత్ జెన్
3) ఇండియా ai 4) ఇండియా జెన్
11. భారత వాయుసేన నూతన చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించినవారు?
1) వీఆర్ చంద్రన్
2) మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్
3) వీకే దుగ్గల్ 4) వీఆర్‌టీ హను
12. ఇటీవల వార్తల్లో నిలిచిన ప్రాణాంతక వైరస్ మార్బర్గ్ ఏ దేశంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు సోకింది?
1) నైజీరియా 2) రువాండ
3) ఇథియోపియా 4) దక్షిణాఫ్రికా

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 2 | 6. 2 | 7. 1 | 8. 2 |
| 9. 1 | 10. 2 | 11. 2 | 12. 2 |

1. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదటి మహిళా అధికారి?
1) పునిత అరోరా 2) ఆర్తి సారిన్
3) మాధురి కనిత్‌కర్ 4) పద్మ
2. కేంద్ర ప్రభుత్వం నూతన ద్రవ్య విధాన కమిటీ సభ్యులను నియమించింది. కొత్త సభ్యులు రామ్‌సింగ్, సౌగత భట్టాచార్య, నగేష్‌కుమార్. వీరిని నాలుగేళ్ల కాలానికి నియమించారు. ద్రవ్య విధానంలో మొత్తం ఎంతమంది సభ్యులు ఉంటారు?
1) 5 2) 3 3) 7 4) 6
3. నీతి ఆయోగ్ సహకారంతో తెలంగాణలో మహిళ వ్యవస్థాపకతను పెంపొందించడానికి మహిళా వ్యవస్థాపక వేదిక మొదటి రాష్ట్ర అధ్యాయాన్ని ఎవరు ప్రారంభించారు?
1) బీవీఆర్ సుబ్రమణ్యం
2) పరమేశ్వరన్ అయ్యర్
3) అమితాబ్ కాంత్
4) సుమన్ బెరి
4. క్లాడియా షిన్‌బామ్ ఏ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు?
1) మెక్సికో 2) కెనడా
3) బెల్జియం 4) అర్జెంటీనా
5. భారత ప్రభుత్వం మిలియన్ ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం ద్వారా క్రూయిజ్ టూరిజంను పెంచడానికి చొరవను ప్రారంభించింది? కొత్తగా ప్రారంభించిన ఈ మిషన్ పేరు ఏమిటి?
1) క్రూయిజ్ భారత్ మిషన్
2) భారత్ వాయేజ్ ప్రోగ్రామ్
3) ఇండియన్ ఓషియన్ టూరిజమ్
4) మారిటైమ్ ఇండియా విజన్
6. 2025లో తొలిసారి ఖో ఖో ప్రపంచ కప్‌కు ఏ దేశం ఆతిథ్యం ఇవ్వనుంది?
1) చైనా 2) బంగ్లాదేశ్
3) ఇండియా 4) పాకిస్థాన్
7. మొదటి ప్రభుత్వ నిధులతో కూడిన మల్టీ మోడల్ ఏఐ ఇనిషియేటివ్ భారత్ జెన్ ఏ నగరంలో ప్రారంభించారు?
1) బెంగళూరు 2) కోల్‌కతా
3) ఫరీదాబాద్ 4) ఢిల్లీ
8. ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీకి నూతన అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
1) కమల్ 2) వోఎన్‌వీ కురుప్
3) ఎంవీ శ్రేయామ్స్ కుమార్
4) రమేశ్ నారాయణ
9. ఆయుష్ మెడికల్ వాల్యూట్రావెల్ సమ్మిట్ 2024 ఎక్కడ ప్రారంభించారు?
1) ముంబయి 2) చెన్నై
3) న్యూఢిల్లీ 4) హైదరాబాద్
10. మౌంట్ ఎరిబస్ ఏ ఖండంలో ఉంది?
1) ఆస్ట్రేలియా 2) యూరప్
3) అంటార్కిటికా 4) ఆఫ్రికా
11. ప్రపంచంలో అతిపెద్ద నౌకాదళ రక్షణ ప్రదర్శన ఈయూఆర్‌వోఎన్ ఏవీఏఎల్ 2024 ఏ దేశం నిర్వహిస్తుంది?
1) చైనా 2) ఫ్రాన్స్
3) ఇండియా 4) రష్యా
12. హార్ప్యూన్ క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
1) చైనా 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) యూఎస్ఏ
13. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్‌కు ఏ దేశం మద్దతు ఇచ్చింది?
1) నేపాల్ 2) శ్రీలంక
3) భూటాన్ 4) మయన్మార్
14. ఇటీవల డేటా ప్రకారం ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద రూఫ్‌టాప్ సౌర విద్యుత్ వ్యవస్థాపన సామర్థ్యంలో ఏ రాష్ట్రం ముందుంది?
1) గుజరాత్ 2) రాజస్థాన్
3) మధ్యప్రదేశ్ 4) తెలంగాణ
15. హెపటైటిస్ ఇ వైరస్ రొకాహైపై వైరస్ రాట్టి జాతికి సంబంధించి ప్రాథమిక రిజర్వాయర్ ఏమిటి?
1) జపాన్ 2) బంగ్లాదేశ్
3) ఇండియా 4) శ్రీలంక
16. అంతర్జాతీయ ఖోఖో ఫెడరేషన్ సహకారంతో 2025లో ప్రారంభ ఖోఖో ప్రపంచ కప్‌ను నిర్వహించే ప్రణాళికలను వెల్లడించిన దేశం?
1) ఇండియా 2) టర్కీ
3) ఫ్రాన్స్ 4) బంగ్లాదేశ్
17. మధ్య ప్రాచ్యంలో పెరుగుతున్న సంక్షోభంపై చర్చించడానికి జీ7 దేశాల దౌత్యపరమైన పరిష్కారానికి పిలుపునిచ్చిన 97 దేశాల అధ్యక్ష దేశం?
1) ఇంగ్లండ్ 2) ఇటలీ
3) ఫ్రాన్స్ 4) ఇండియా
18. ప్రధాని మోదీ ఏ నగరంలో ఉన్న రహదారికి అధికారికంగా 'జమైకా మార్గ్' అని పేరు పెట్టినట్లు ప్రకటించారు?
1) ముంబయి 2) కోల్‌కతా
3) బెంగళూరు 4) ఢిల్లీ
19. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ధరి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌ను ప్రధాని ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) జార్ఖండ్ 2) ఛత్తీస్‌గఢ్
3) బీహార్ 4) తెలంగాణ
20. భారత ప్రచురణ కర్తల సమాఖ్య ఏటా అందించే ఫ్రెండ్స్ ఆఫ్ పబ్లిషింగ్ అవార్డును ఈ ఏడాది ఎవరికి అందజేశారు?
1) క్రితివెంటి శ్రీనివాసరావు
2) యానం వెంకట రెడ్డి
3) సౌమ్య 4) జస్టిస్ హిమా కోహ్లి
21. ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి నాటో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మార్క్ రుట్ ఏ దేశానికి చెందినవారు?
1) ఐస్‌లాండ్ 2) పోలాండ్
3) న్యూజిలాండ్ 4) నెదర్లాండ్స్
22. 'చరోన్' అనే పేరు గల ఉపగ్రహంపై కార్బన్ డై ఆక్సైడ్ ఉన్నట్లు కనుగొన్నారు. ఇది ఏ గ్రహానికి ఉపగ్రహం?
1) గురు 2) వీనస్
3) ప్లూటో 4) యురేనస్

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 1 | 4. 1 |
| 5. 1 | 6. 3 | 7. 4 | 8. 3 |
| 9. 1 | 10. 3 | 11. 2 | 12. 4 |
| 13. 3 | 14. 1 | 15. 2 | 16. 1 |
| 17. 2 | 18. 4 | 19. 1 | 20. 1 |
| 21. 4 | 22. 3 | | |

1. ప్రపంచంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన తయారీ అదానీ గ్రూప్ ఏ సంస్థకు పునరుత్పాదక శక్తిని సరఫరా చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది?
1) మైక్రోసాఫ్ట్ 2) గూగుల్
3) ఫేస్‌బుక్ 4) ఐబీఎం
2. ప్రధాని మోదీ గాంధీ జయంతి సందర్భంగా ఏ రాష్ట్రంలో బయో సీఎన్‌జీ ప్లాంట్‌తో లాల్ తిపరా గోశాలను ప్రారంభించారు?
1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
3) తమిళనాడు 4) కర్ణాటక
3. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏ సంస్థతో కలిసి క్లైమేట్ అండ్ హెల్త్ సొల్యూషన్స్ ఇండియా కాన్‌క్లేవ్‌ను ప్రారంభించింది?
1) ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు
2) వరల్డ్ బ్యాంకు
3) ఐఎంఎఫ్
4) యూఎన్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్
4. వన్యప్రాణుల వారోత్సవాలు 2024 దేశంలో అధికారికంగా ఏ జాతీయ పార్కులో ప్రారంభించారు?
1) జిమ్ కార్బెట్ 2) నాన్ డఫా
3) కజిరంగా 4) డచిగామ్
5. రెటీనా కన్నీళ్లు, డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సమస్యలకు చికిత్స చేయడానికి కొత్త పద్ధతులను అభివృద్ధి చేసిన ఐఐటీ పేరు?
1) ఐఐటీ బెంగళూరు
2) ఐఐటీ మద్రాస్
3) ఐఐటీ గువాహటి
4) ఐఐటీ హైదరాబాద్
6. అంతర్జాతీయ స్పేస్ మిషన్ సంస్థ లూనార్స్ రీసెర్చ్ స్టేషన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన మోహనసాయి ఆకుల ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) కర్ణాటక 2) ఏపీ
3) ఒడిశా 4) తెలంగాణ
7. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో ప్రపంచంలో తొలి ఏఐ ప్యాసింజర్ ప్లేన్ ను తయారు చేసేందుకు జత కట్టిన రెండు దేశాలు ఏవి?
1) అమెరికా-కెనడా
2) బ్రెజిల్-కెనడా
3) కెనడా-ఫ్రాన్స్
4) ఇండియా-అమెరికా
8. భీకర గాలులు, కుండపోత వర్షాలతో బీభత్సం సృష్టిస్తున్న క్రాథన్ తుఫాను ఏ దేశాన్ని వణికిస్తుంది?
1) ఇండోనేషియా 2) మలేషియా
3) తైవాన్ 4) మంగోలియా
9. సరిహద్దు వాణిజ్య విభాగంలో త్రైపాక్షిక ఒప్పందంలో భాగంగా భారత్ ఏయే దేశాలతో సంతకం చేసింది?
1) నేపాల్, బంగ్లాదేశ్
2) నేపాల్, పాకిస్థాన్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక, నేపాల్
10. ఇండియా ఫ్రేమ్‌వర్క్ కోసం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గ్రోత్ ఇనిషియేటివ్‌పై ఇటీవల ఏ దేశాలు సంతకాలు చేశాయి?
1) రష్యా, చైనా
2) యూఎస్ఏ, జపాన్, సౌత్‌కొరియా
3) యూకే, ఆస్ట్రేలియా, కెనడా
4) న్యూజిలాండ్, జర్మనీ, ఫ్రాన్స్
11. వరల్డ్ జస్టిస్ ప్రాజెక్టు విడుదల చేసిన రూల్ ఆఫ్ లా ఇండెక్స్ 2024లో భారత్ ర్యాంకు ఎంత?
1) 65 2) 74
3) 79 4) 54
12. డాంగ్ ఫెంగ్-26 క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
1) చైనా 2) రష్యా
3) ఇజ్రాయెల్ 4) ఇరాన్
13. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి?
1) విపిన్ కుమార్ 2) విజయ్ కృష్ణ
3) నీరజ్ పటేల్ 4) ప్రీతమ్ జోషి

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 1 | 4. 4 |
| 5. 2 | 6. 4 | 7. 2 | 8. 3 |
| 9. 1 | 10. 2 | 11. 3 | 12. 1 |
| 13.1 | | | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

